క్లుప్తంగా

పూలే దంపతులు, సరస్వతీ విగ్రహాలు ఆవిష్కరణ



విగ్రహాలు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి, మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజుల ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

గంభీరావుపేట/కోనరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోనరావుపేట: మండలం ధర్మారం ఉన్నత పాఠశాలలో గురువారం సరస్వతీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.

వసంత పంచమి వేడుకలు



హోమం చేస్తున్న రుత్వికులు

వేములవాడ: వసంత పంచమిని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని సరస్వతీ శిశు మందిరంలో గురువారం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు చిలుక గట్టు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ముస్తాబాద్: స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరీ ఆలయ నిర్మాణానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీకన్యకాపరమేశ్వరీ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు గందె రమేశ్, చందా విజయ్‌కుమార్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంట్

తంగళ్లపల్లి: మండలంలోని అంకుషాపూర్ ప్రభుత్వ పాఠశాలకు గురువారం సర్పంచ్ కొయ్యెడ ఎల్లవ్వ–నాంపెల్లి దంపతులు తమ కూతురు అనూష జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ వితరణ చేశారు. ఎంపీటీసీ కుంటయ్య, ఎస్ఎంసీ చైర్మన్ మమత పాల్గొన్నారు.



తెలంగాణ చౌక్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు



బీజేపీ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ



వేములవాడరూరల్ తహసీల్దార్ కార్యాలయంలో



జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ రాజు

ఘనంగా గణతంత్ర వేడుకలు

74వ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కోర్టులో జడ్జి సత్తు రవీందర్, తెలంగాణ చౌక్‌లో ఎమ్మెల్యే రమేశ్‌బాబు, రాజన్న ఆలయంలో ఈవో కృష్ణప్రసాద్, డీఎస్పీ కార్యాలయంలో నాగేంద్రచారి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అన్వేశ్, టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్, సెస్ కార్యాలయంలో ఏఈ సుష్మ జెండా ఎగురవేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాగారం వెంకటస్వామి, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి రాములు జెండా ఎగురవేశారు. అలాగే మండల కేంద్రాల్లో ఎంఆర్వోలు, ఎంపీడీవోలు, ఎస్సైలు, మున్సిపల్ కమిషనర్లు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు - సాక్షి నెట్‌వర్క్



బోయినపల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



జెండా వందనం చేస్తున్న సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



గంభీరావుపేట: మండల పరిషత్ కార్యాలయంలో..



తంగళ్లపల్లిలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో లచ్చాలు



ఎల్లారెడ్డిపేట: జెండా ఆవిష్కరణలో సీఐ మొగిలి



చందుర్తి: జెండా ఆవిష్కరిస్తున్న సీఐ కిరణ్‌కుమార్

ఆత్మగౌరవానికి ప్రతీక డబుల్ బెడ్రూం ఇళ్లు

- చొప్పదండి మ్మెల్యే సుంకె రవిశంకర్
- నర్సింగాపూర్‌లో డబుల్ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ

బోయినపల్లి: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గురువారం గతంలో డ్రా ద్వారా ఎంపికైన 20 మంది లబ్ధిదారుల డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సర్పంచ్ జోగినిపల్లి ప్రేమ్‌సాగర్ రావు, తహసీల్దార్ దర్పెల్లి నరేశ్, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, వైస్‌ఎంపీపీ కొనుకటి నాగయ్య, బూర్గుల నందయ్య పాల్గొన్నారు.



భూమిపూజలో ఎమ్మెల్యే రవిశంకర్

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట: పేదింటి ఆడబిడ్డల పెళ్లి తల్లిదండ్రులకు భారం కావొద్దనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆడబిడ్డలకు అండగా ఉంటున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని రేపాక, ఆరెపల్లి, ముస్కాన్‌పేట, పొత్తూరు, పత్తికుంటపల్లి, తాళ్లపల్లి, గాలిపల్లి తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లికి సీఎం కేసీఆర్ అన్నీ తానై నిలబడుతున్నారన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, దళితుల సంక్షేమం కోసం దళితబంధు, ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

రిపబ్లిక్ డే క్రికెట్ విజేతగా కొదురుపాక



కప్‌తో కొదురుపాక జట్టు

బోయినపల్లి: మండలంలోని కొదురుపాకలో నిర్వహించిన మండల స్థాయి రిపబ్లిక్ డే క్రికెట్ విజేతగా కొదురుపాక జట్టు, రన్నర్‌గా నీలోజిపల్లి జట్టు నిలిచింది. గురువారం హైస్కూల్‌లో విజేతలకు హెడ్‌మాస్టర్ రంగనాథశర్మ, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మందాల వరుణ్ బహుమతులు అందించారు. విజేతలకు బహుమతులను మందాల వరుణ్ స్పాన్సర్ చేశారు.

టోర్నీ విజేతకు ట్రోఫీ అందజేత



సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి బోనాలలో ఎల్లారెడ్డిపేట మండలం పదిర మాజీ సర్పంచ్, హైకోర్ట్ అడ్వకేట్ యెలగారి అశోక్ తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో గెలుపొందిన విన్నర్, రన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు, నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వెంకట్ లా అసోసియేషన్ సభ్యులు అన్సార్ ఆలీ, వివేక్, రమేశ్, శ్రీనివాస్, కైలాస్ పాల్గొన్నారు.

అరకొర వైద్యం.. పట్టించుకోని వైనం

- నాలుగు దాటితే అందని వైద్యం
- పక్క మండలానికి పరుగులు
- అరేళ్లుగా అరకొర వైద్య సేవలు
- పట్టించుకోని పాలకులు
- అలసత్వంలో అధికారులు

వీర్నపల్లి: జిల్లా పునర్విభజన పుణ్యమా అని మండల కేంద్రంగా మారినా, తమకు అన్ని సౌకర్యాలు మెరుగుపడతాయని మండల వాసుల కన్న కలలు కల్లలయ్యాయి. గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి మారిన వీర్నపల్లి పరిస్థితిలో మార్పు లేదు. అరేళ్లకాలంగా వైద్య సేవలకు నోచుకోని పరిస్థితి నెలకొంది. ప్రాథమిక ఉప వైద్య ఆరోగ్య కేంద్రం పేరుకు తప్పా పేషంట్లకు వైద్య సేవలందించే నాథుడే లేడు. అడపదడపా సేవలందించినా సాయంత్రం నాలుగు దాటిన తర్వాత ఏదేని ఆరోగ్య సమస్య వస్తే మళ్లీ ఆర్ఎంపీ సూచించిన దవాఖానాలకు, పక్క మండలంలోని ప్రయివేటు ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వస్తోంది.



వీర్నపల్లిలో ఉన్న ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం

కొత్త మండలంగా ఏర్పడిన తర్వాత వైద్య సేవలు మరింత మెరుగుపడాల్సి పోయి రూ.10 లక్షల వ్యయంతో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించిన తరువాత అడపాదడపా వైద్య ఆరోగ్య యంత్రాంగం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు పరిమితమైనట్లు విమర్శలు వస్తున్నాయి.

మండలంలో రెండు కేంద్రాలు

మండల కేంద్రంతోపాటు గర్జనపల్లి ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలందుతున్నాయి. ఈ సమయంలో అధికంగా రైతులు పొలం పనులకు వెళ్తారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించేందుకు పని వేళలు మార్చాలన్న డిమాండ్ అధికంగా ఉంది. అంతేకాకుండా కేంద్రంలో పనిచేసే ఉద్యోగులు స్థానికంగా ఉండాలని అప్పుడే అత్యవసర సమయంలో సేవలను వినియోగించుకునే వీలుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

మాటిచ్చి.. మరిచారు

అప్పటి ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ దత్తత తీసుకున్న ఈ మండల కేంద్రంలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేశారు. 24 గంటల పాటు వైద్యం అందించేందుకు 30 పడకల దవాఖానాను ఏర్పాటు చేస్తానని ప్రకటించి ఇప్పటికీ ఏళ్లు గడుస్తున్న అది ఆచరణకు నోచుకోలేదు.

వైద్యం భారం

రెండు ప్రాథమిక ఉప కేంద్రలు అలంకారప్రాయంగానే మిగిలాయి. సాయంత్రం 4 గంటల వరకే వైద్యసేవలు అందిస్తుండడంతో ఆ తరువాత ప్రమాదలు జరిగినా తీవ్ర అనారోగ్యానికి గురైనా స్థానికంగా ఉండే ఆర్ఎంపీలను ఆశ్రయించాల్సి వస్తుంది. లేదంటే ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల జిల్లా కేంద్రానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో దవాఖానాలకు వెళ్లాల్సి వస్తుంది. మండలంలో 17గ్రామాల్లో 16వేల మంది జనాభా ఉన్నా పీహెచ్‌సీలో డాక్టర్ లేకపోవడం గమనార్హం. తండాలు, పల్లె జనానికి సకాలంలో వైద్యం అందే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సత్వర వైద్యం అందించేందుకు మాత్రం చొరవ తీసుకునే వారే లేకుండా పోయారు. 24 గంటలు వైద్య కేంద్రంలో సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్న సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న డిమాండ్ ప్రజలందరిలో ఉంది.

వైద్య సేవలందించాలి



పీహెచ్‌సీల్లో 24 గంటల వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలు పనులకు వెళ్లే సమయంలో పీహెచ్‌సీ ఓపెన్ చేసి ఉండడం వల్ల లాభం ఏమి? అలాగే వైద్యం అందించేందుకు ఉన్న సిబ్బంది స్థానికంగా ఉండాలి.

– అరుణ్‌కుమార్, ఎంపీటీసీ, వీర్నపల్లి

అప్‌గ్రేడ్ చేయాలి



వీర్నపల్లి, గర్జనపల్లిలో ఉన్న పీహెచ్‌సీల్లో ఉదయం నుంచి సాయంకాలం వరకు సేవలకు వీలుంది. మండల కేంద్రంగా మారిని వీర్నపల్లి కేంద్రం హోదా పెరిగితే 24 గంటల సేవలందుతాయి. ఇప్పుడున్న నిబంధనల ప్రకారం 24 గంటల సేవలందించేందుకు నిబంధనలు లేవు.

– డాక్టర్ స్రవంతి, ఇన్‌చార్జి వైద్యురాలు, వీర్నపల్లి

హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభం

ఎల్లారెడ్డిపేట/చందుర్తి ముస్తాబాద్/గంభీరావుపేట: మండల కేంద్రాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర గురువారం ప్రారంభమైంది. జెడ్పీటీసీ నాగం కుమార్, మండల అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, చింతపంటి రామస్వామి, యెల్ల బాల్‌రెడ్డి, హమీద్ ఆధ్వర్యంలో ఆయా మండల ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు మద్దతుగా ఈ పాదయాత్రను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, కార్యదర్శులు లింగంగౌడ్, గిరిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, ఎంపీటీసీ శ్రీనివాస్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు బొజ్జ మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షుడు బానాల రవీందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దారం చంద్రం, నాయకులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: పాదయాత్ర చేస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిపేటలో విద్యార్థుల ప్రదర్శన



కోనరావుపేటలో..



ముస్తాబాద్‌లో ..

అలరించిన చిన్నారుల విన్యాసాలు

ముస్తాబాద్/కోనరావుపేట/గంభీరావుపేట కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగులతో, పచ్చని గడ్డితో వేసిన ఇండియా ఆకృతి అందరినీ ఆకట్టుకుంది. పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలల్లో ఆట పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులందజేశారు.